RNI-TELTEL/2017/72695

26 జనవరి 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :326

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# ప్రతిపక్షాల్లో కోవర్టులు!

- అన్ని పార్టీల్లో ఇన్‌ఫార్మర్లను పెట్టుకున్న కేసీఆర్
- విపక్ష నేతల్లో తగవులు ఉన్నాయని దుష్ప్రచారం
- అక్రమ సొమ్ముతో ప్రజాస్వామ్యాన్ని చెరబట్టారు
- ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారు?
- పార్టీకి 850 కోట్ల ఫండ్ ఎక్కడినుంచి వచ్చింది?
- వంద కోట్లు ఉంటేనే పోటీ చేసే పరిస్థితి తెచ్చారు
- ప్రభుత్వ భూముల కబ్జాపై విచారణ చేపట్టాలి: ఈటల



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ అన్నిప్రతిపక్ష పార్టీల్లోనూ ఇన్‌ఫార్మర్లు, కోవర్టులను పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీల్లో నేతల మధ్య తగవులు ఉన్నాయంటూ వారితో కథనాలను ప్రచారం చేయిస్తారని, ఈ పార్టీల కంటే చివరకు కేసీఆరే దిక్కు అని ప్రజలు అనుకునేలా వారు ప్రచారం చేస్తారని తెలిపారు. బుధవారం షామీర్‌పేటలోని తన నివాసంలో ఈటల మీడియాతో మాట్లాడారు. తన కదలికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నిఘా పెట్టారని తెలిపారు. 2018 ఎన్నికల సందర్భంగా గోల్కొండ హోటల్‌లో కొంతమంది ఇంటెలిజెన్స్ అధికారులే టీ కప్పులు అందించారన్నారు. కొందరు పోలీసు అధికారులు కేసీఆర్‌కు బానిసలుగా మారారని ఈటల ఆరోపించారు. కొన్ని కేసుల్లోనైతే ఏ సెక్షన్లు పెట్టాలో కూడా కేసీఆరే సూచిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ రాజ్యంలో రూ.వంద కోట్లు ఉంటేనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే పరిస్థితి ఏర్పడిందని ఈటల అన్నారు. ఏ పార్టీ ఎక్కువ డబ్బు ఇస్తే.. ఆ పార్టీకే ఓటేస్తామని ప్రజలే చెప్పే పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. మునుగోడులో ఇదే జరిగిందని, ఈ దుర్నీతిని దేశంపై రుద్దేందుకే బీఆర్ఎస్ పార్టీని పెట్టారని ఆరోపించారు. "కర్ణాటక, తమిళనాడు, పంజాబ్, ఏపీ, యూపీ, బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికలకు తెలంగాణ నుంచి డబ్బులు పంపిస్తారా? ఇదేమైనా మీ తాత జాగీరా?

వివరాలు 2లో..

## పద్మాల పంట

### తెలుగు రాష్ట్రాల నుంచి 12 మంది ఎంపిక

- 2023 ఏడాదికి గాను పద్మ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం
- ఏపీ, తెలంగాణ నుంచి 12 మందికి పురస్కారం
- చినజీయర్ కు పద్మ భూషణ్, కీరవాణికి పద్మశ్రీ

వివరాలు 2లో..





## రాజ్యాంగ ఆశయాలు సాధిద్దాం..



- ఫెడరల్ స్ఫూర్తితో పాలిస్తేనే దేశంలో ప్రగతి
- ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సందేశం
- దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 91 మంది ఐపీఎస్‌ల బదిలీ




- పలు జిల్లాల ఎస్పీలకు స్థానచలనం
- పలువురు కమిషనర్లూ ఇతర చోట్లకు
- రాష్ట్రచరిత్రలో తొలిసారి భారీ మార్పులు
- పోలీస్ శాఖ పూర్తిగా పునర్వ్యవస్థీకరణ
- నాన్-క్యాడర్ ఎస్పీలకూ పోస్టింగులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో పోలీస్‌శాఖను ప్రభుత్వం పూర్తిగా పునర్వ్యవస్థీకరించిం ది. రాష్ట్ర చరిత్రలో తొలిసారి ఏకంగా 91 మంది పోలీస్ ఉన్నతాధికారులను ఒకేరోజు బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. 51 మంది ఐపీఎస్‌లు, 40 మంది నాన్-క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం వివిధ ప్రాంతాలకు బదిలీ చేసింది. 2006 నుంచి 2020 వరకు వివిధ

వివరాలు 2లో..

## ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి

- రాష్ట్రంలో విస్తృతంగా చేపట్టాలి
- అవసరమైతే అగ్నిమాపక చట్టాలు మార్చేందుకు సర్కారు సిద్ధం
- రాంగోపాల్‌పేట్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



- ఉన్నతస్థాయి సమీక్షలో మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్
- మార్గదర్శకాల సూచనకు ఉన్నత స్థాయి కమిటీ : మంత్రి తలసాని
- నిర్మాణాల్లో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాల్సిందే : హోంమంత్రి

వివరాలు 2లో..

## సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విద్యుత్ చార్జీల భారంపై సీఎం కేసీఆర్ కు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 'విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట పేదోడి జేబుకు చిల్లుపెట్టడానికి సిద్ధమయ్యారు. మీ తొమ్మిదేళ్ల అసమర్థ పాలన, అప్పుల భారం, ఆర్థిక సంక్షోభం తప్ప తెలంగాణకు ఒరిగింది శూన్యం' అని రేవంత్? రెడ్డి విమర్శించారు. అందులో 'మీ కుటుంబ అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ప్రభుత్వ సంస్థలు దివాలా తీశాయి. మీ అసమర్థతను, వ్యవస్థల పతనాన్ని కప్పి పుచ్చుకోవడానికి విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట ప్రజల నెత్తిన అదనపు భారం మోపుతున్నారు. గతంలో అభివృద్ధి చార్జీలు, ఎడ్యుకేషన సెస్? లు, గ్రీన్ సెస్ ల పేరితో భారం మోపారు' అని రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ఊరువాడ డబ్బాకొట్టుకుంటున్న కేసీఆర్..

వివరాలు 2లో..

## ఎమ్మెల్యే వేధిస్తుండని మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా



### బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై తీవ్ర వ్యాఖ్యలు
### అడుగడుగునా వేధింపులకు గురిచేశారని మండిపాటు
### డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆవేదన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి బోగ శ్రావణి రాజీనామా చేశారు. మీడియా ముందు కంటతడి పెట్టిన ఆమె.. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ మహిళ ఎదగడం చూసి ఓర్వలేక ప్రతి తప్పుకు తనని బాధ్యుల్ని చేశారని శ్రావణి ఆవేదన

వివరాలు 2లో..

## రాజ్ భవన్‌లోనే రిపబ్లిక్ డే వేడుకలు..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గణతంత్ర దినోత్స వ వేడుకల విషయంలో తెలంగాణ ప్రభుత్వ వైఖరిపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతేడాదిలాగే ఈసారి కూడా పరేడ్ గ్రౌండ్‌లో కాకుండా రాజ్ భవన్ లో నిర్వహించాలంటూ ప్రభుత్వం లేఖ పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా పేరుతో రిపబ్లిక్ డే వేడుకలు జరపకపోవడంపై గవర్నర్ ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 21న రాజ్ భవన్?కు లేఖ పంపిన ప్రభుత్వం ఈసారి కూడా రాజ్ భవన్ లోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గవర్నర్ తమిళిసై జాతీయ జెండా

వివరాలు 2లో..

## రిపబ్లిక్ డే వేడుకను నిర్వహించండి

### కేసీఆర్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యావత్ భారతదేశం నేడే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోబోతోంది. మరోవైపు, ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి ఏ మాత్రం స్పందించలేదు. అసలు వేడుకలను నిర్వహిస్తున్నారా? లేదా? అనే విషయంలో సైతం సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలను

వివరాలు 2లో..

## కేసీఆర్ రాజ్యాంగాన్ని కించపరుస్తుండు

### రిపబ్లిక్ డే నిర్వహణకు కూడా హైకోర్టును ఆశ్రయించాల్సిన దుస్థితి వచ్చిందన్న కిషన్ రెడ్డి
### కేసీఆర్ వల్ల తెలంగాణ పరువు పోతోందని విమర్శ
### కేసీఆర్ మాదిరి దిగజారుడు రాజకీయాలు ఎవరూ చేయలేదని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రిపబ్లిక్ డే ను నిర్వహించుకో వడానికి కూడా హైకోర్టును ఆశ్రయించాల్సిన దుస్థితి తెలంగాణలో నెలకొందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యల వల్ల దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు పోతోందని చెప్పారు. అధికారంలో ఎవరు ఉన్నా రాజ్యాంగబద్ధమైన నిబంధనలను పాటించాల్సిందేనని చెప్పారు. రాజ్యాంగేతర శక్తులకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. తన కుమారుడు కేటీఆర్ సీఎం అవ్వడేమో అనే భయంతోనే కేసీఆర్ ఘర్షణాత్మకమైన వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శించారు. ఈ కారణం వల్లే ఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్ కు శకటానికి సంబంధించిన ప్రపోజల్ ను కూడా పంపలేదని అన్నారు. దేశంలో ఎన్నోసార్లు గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు అభిప్రాయ భేదాలు వచ్చాయని... కానీ, కేసీఆర్ మాదిరి ఎవరూ ఇంత దిగజారుడు రాజకీయాలు చేయలేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో చాలా విచిత్రమైన రాజకీయాలు జరుగుతున్నాయని అన్నారు.సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించకపోవడం కేసీఆర్ రాజరికానికి నిదర్శనమని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా వ్యవహారించలేదన్న కిషన్ రెడ్డి.. కేసీఆర్ విచిత్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం కారణంగా రాష్ట్రం పరువుపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిజాం ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాడని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం కోసం ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ను ఎత్తేసిన సీఎం ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల కార్యకర్తలను అరెస్టులు చేయడం రివాజుగా మార్చుకున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో సభలు, సమావేశాలు, పాదయాత్రలు చేసేందుకు హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంప్రదాయాలను పాటించడం లేదని విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం అన్ని రాష్ట్రాల్లో సంప్రదాయంగా వస్తోందన్న కిషన్ రెడ్డి.. కేసీఆర్ సర్కారు మాత్రం గవర్నర్ ప్రసంగం కుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## ఎమ్మెల్యే వేధిస్తుండని మున్సిపల్ ఛైర్ పర్సన్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. కౌన్సిలర్లను సైతం ఎమ్మెల్యే సంజయ్ టార్చర్ చేశాడని ఆమె ఆరోపించారు. తనకు చెప్పకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టొద్దని ఎమ్మెల్యే హుకుం జారీ చేశాడని, తన పదవితో పోలిస్తే మున్సిపల్ చైర్మన్ పదవి చాలా చిన్నది అంటూ చాలాసార్లు సంజయ్ అవమానించాడని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే ఇబ్బందులు పెడుతున్నా అభివృద్ధే లక్ష్యంగా తాను ముందుకు వెళ్ళానని శ్రావణి చెప్పారు. పేరుకే తాను మున్సిపల్ చైర్మన్ నని పెత్తనమంతా ఎమ్మెల్యేనే చలాయించేవాడని శ్రావణి ఆరోపించారు. పార్టీ కోసం పనిచేస్తున్నా కక్షగట్టి ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ కవితను కలవకూడదని, కేటీఆర్ పేరు ప్రస్తావించకూడదని సంజయ్ కుమార్ హెచ్చరించారని శ్రావణి అన్నారు. ఎమ్మెల్యే నుంచి తమకు ఆపద ఉందన్న శ్రావణి తన కుటుంబానికి ఏమైనా జరిగితే అందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణమని చెప్పారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని కోరారు.

## రాజ్ భవన్‌లోనే రిపబ్లిక్ డే వేడుకలు..

- మొదటి పేజి తరువాయి

ఎగరవేస్తారని అందులో చెప్పింది. చీఫ్ సెక్రటరీతో పాటు డీజీపీ ఈ కార్యక్రమానికి హాజరవుతారని లేఖలో స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఈసారి కూడా గవర్నర్ తమిళిసై రాజ్ భవన్ లోనే గణతంత్ర వేడుకలు నిర్వహించనున్నారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆమె సొంత ఖర్చులతో ప్రత్యేక విమానంలో పుదుచ్చేరికి వెళ్లనున్నారు. అక్కడ రిపబ్లిక్ డే వేడుకల్లో తమిళిసై పాల్గొంటారు. ఇదిలా ఉంటే తెలంగాణలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించకపోవడంపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. రాష్ట్రాలు గణతంత్ర వేడుకలు నిర్వహించి విద్యార్థులను అందులో భాగస్వాములను చేయాలని కేంద్రం సర్క్యులర్ పంపినా కేసీఆర్ సర్కారు దాన్ని బేఖాతరు చేస్తోందని పిటిషన్ లో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను రాష్ట్రం ధిక్కరించడంపై దాఖలైన ఈ లంచ్ మోషన్ పిటిషన్ పై జస్టిస్ మాధవి ధర్మాసనం విచారణ జరపనుంది.

## రిపబ్లిక్ డే వేడుకను నిర్వహించండి

- మొదటి పేజి తరువాయి

జారీ చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలంటూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. పరేడ్ తో కూడిన వేడుకలను నిర్వహించాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. పరేడ్ తో కూడిన వేడుకలను ఎక్కడ నిర్వహించాలనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవాలని తెలిపింది.

## రాజ్యాంగ ఆశయాలు సాధిద్దాం..

హైదరాబాద్, ): రాష్ట్రాల సమాఖ్యగా వర్ధిల్లుతున్న భారత దేశంలో ఫెడరల్ స్ఫూర్తి పరిఢవిల్లుతూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలస్తంభాలుగా పాలన సాగినప్పుడు మాత్రమే దేశంలో సంక్షేమం విలసిల్లి, మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. విభిన్న పూలతో కూడిన పుష్పగుచ్ఛం మాదిరి విభిన్న సామాజిక, సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచారాలతో భిన్నత్వంలో ఏకత్వాన్ని పొదిగిఉండటమే భారతదేశ ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకొంటూ మనకు మనం సగర్వంగా సమర్పించుకొన్న పవిత్ర రాజ్యాంగాన్ని ప్రతీ పౌరుడు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, ఆ ఆశయాలను సాధించేందుకు మరింతగా కృషి చేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సమానత్వంతో కూడిన సమర్థ, ప్రజాస్వామిక పాలన ద్వారానే దేశ రా జ్యాంగం ఆశించిన లక్ష్యం పరిపూర్ణంగా సిద్ధిస్తుందని తెలిపారు. భారత 74వ గణతంత్ర దినోత్సవాన్ని (జనవరి 26) పురసరించుకొని దేశ ప్రజలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్వసత్తాక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారత్‌లో రాజ్యాంగబద్ధ పాలనకు అంకురార్పణ జరిగిన ఈ రోజు దేశ పౌరులందరికీ పండుగ దినమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రజలు సదా స్మరించుకొంటారని తెలిపారు.

## పద్మాల పంట

2023 సంవత్సరానికి గాను దేశ అత్యున్నత పురస్కారాలైన పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 106 పద్మ అవార్డులను ప్రదానం చేయడానికి రాష్ట్రపతి ఆమోదించారు. ఈ జాబితాలో 6 పద్మవిభూషణ్, 9 పద్మభూషణ్ మరియు 91 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 7 గురు మరణానంతర అవార్డు గ్రహీతలు కూడా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి ఏడుగురికి , తెలంగాణ నుంచి ఐదుగురు పద్మ పురస్కారం దక్కిన వారిలో ఉన్నారు. అందులో చినజీయర్ కు పద్మ భూషణ్, సంగీత దర్శకులు కీరవాణికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి

## రాష్ట్రంలో 91 మంది ఐపీఎస్‌ల బదిలీ

- మొదటి పేజి తరువాయి

బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్‌లకు పోస్టింగులు ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత మారిన పరిపాలన స్వరూపానికి అనుగుణంగా పోలీసు అధికారులను కేటాయించారు. పలు జిల్లాల్లో చాలాకాలంగా పనిచేస్తున్న ఎస్పీలకు స్థానచలనం కల్పించారు. పలు కమిషనరేట్ల కమిషనర్లకూ బదిలీలు తప్పలేదు. పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగులు కల్పించింది ప్రభుత్వం. దేశంలో అత్యుత్తమ పోలీస్‌గా గుర్తింపు సాధించిన తెలంగాణ పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ బదిలీలు చోటుచేసుకొన్నాయి.

## సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ

- మొదటి పేజి తరువాయి

పరిపాలనలో విద్యుత్ సంస్థలు 60 వేల కోట్ల నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమే 20 వేల కోట్ల మేర బకాయి పడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.. కరోనా దెబ్బ, ఇంధన ధరలు, నిత్యావసరాల రేట్లు పెరుగుదలతో ప్రజలు అల్లాడుతుంటే విద్యుత్ డిపాజిట్ల పేరుతో ప్రభుత్వమే పేద, మధ్యతరగతి ప్రజలను దోచుకోవడానికి తెగబడటం క్షమించరాని విషయం అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ కార్యచరణ తీసుకుంటుందని రేవంత్ హెచ్చరించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఐపీఎస్ అధికారి అఖిల్ మహాజన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్?, 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అఖిల్ మహాజన్ మంచిర్యాల ఏసీపీగా, రామగుండం కమిషనరేట్ అడ్మిన్ గా పనిచేశారు. ప్రస్తుతం మంచిర్యాల డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న రాహుల్ హెగ్డే స్థానంలో అఖిల్ మహాజన్ ను ప్రభుత్వం నియమించింది.

# ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లోని భారీ, ఎత్తయిన భవనాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, దవాఖానలు, పాఠశాలలు, అపార్ట్‌మెంట్లలో అగ్నిమాపక తనిఖీలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ, అనుమతులపై బీఆర్కే భవన్‌లో మంత్రులు, అధికారులతో ఆయన బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఫైర్‌సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. మున్సిపల్, పోలీస్, ఫైర్, తదితర శాఖల అధికారులు సమయన్వంతో పనిచేస్తూ.. నిర్ణీత కాలంలో తనిఖీలు పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా దవాఖానలు, పాఠశాల భవనాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోదాములు, వాణిజ్య భవనాలు, ఎత్తయిన అపార్టుమెంట్లలో తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని చెప్పారు. గణనీయంగా పెరుగుతున్న నగర జనాభాకు భద్రత కల్పించడమే తమకు అత్యంత ముఖ్యమైన అంశమని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ తనిఖీల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమైతే 1999లో రూపొందించిన ఫైర్ సేఫ్టీ చట్టాలను మార్చేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

**మార్గదర్శకాలకు ఉన్నతస్థాయి కమిటీ**

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ నగరాల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరుగకుండా సరైన మార్గదర్శకాలు సూచించడానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 25 లక్షల వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్నాయని, అవన్నీ తమ సొంత ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకొనేవిధంగా తగిన మార్గదర్శకాలు జారీచేయాలని అన్నారు. హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేసే సమయంలోనే ఫైర్ సేఫ్టీకి సంబంధించిన నిబంధనలు అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ భారీ అగ్నిప్రమాదాలు జరుగకుండా చేపట్టాల్సిన చర్యలపై తగు ప్రతిపాదనలు సమర్పించడానికి ఉన్నతస్థాయి అధికారుల కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫైర్ సేఫ్టీ తనిఖీల్లో సహకరించని, నిబంధనలు పాటించని వ్యాపార, వాణిజ్య సంస్థలపై ప్రత్యేక చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. ఈ సమీక్షలో హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అర్వింద్‌కుమార్, ఇంధన, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి సునీల్ శర్మ, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, జలమండలి ఎండీ దానకిషోర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, మేడ్చల్ కలెక్టర్ హరీశ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ**

వేసవి సమీపిస్తున్న తరుణంలో అటవీ రక్షణకు, అగ్ని ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్‌ఎం డోబ్రియాల్ అన్నారు. అరణ్య భవన్‌లో రెండు రోజుల పాటు అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్లు, జిల్లా అటవీ అధికారులు, డివిజనల్ ఫారెస్ట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అడవులపై పెరిగిన ఒత్తిడి కారణంగా రక్షణ చర్యల విషయంలో రాజీ పడవద్దని కోరారు. వేసవిలో అగ్ని ప్రమాదాల రూపంలో అడవులకు ముప్పు పొంచి ఉంటుందని, నివారణ కోసం బీట్ల వారీగా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వేసవిలో వన్యప్రాణుల తాగునీటి కోసం తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో కంపా నిధులు, పనులు, పురోగతి, అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం, గిరిజన గూడేలకు మౌలిక సదుపాయాల కల్పన, అటవీ నేరాల కేసుల సత్వర పరిష్కారం, తదితర విషయాలపై చర్చించారు. పీసీసీఎఫ్ (కంపా) లోకేశ్ జైస్వాల్, పీసీసీఎఫ్ (ఎఫ్ సీఏ) ఎంసీ పర్గెయిన్, పీసీసీఎఫ్(విజిలెన్స్) ఏలూసింగ్ మేరు, అన్ని సర్కిళ్లకు చెందిన చీఫ్ కన్జర్వేటర్లు, జిల్లా అటవీ అధికారులు, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

**నిబంధనలు పాటించని భవనాల గుర్తింపునకు కమిటీ**

జీహెచ్‌ఎంసీ పరిధిలోని భవనాలపై సేఫ్టీ తనిఖీలు నిర్వహిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం బీఆర్‌ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ నగరంలో అక్రమ కట్టడాలు, ఫైర్ సేఫ్టీ పాటించని భవనాలను గుర్తించేందుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించనున్నామని తెలిపారు. ఈ కమిటీ ప్రైవేటు భవనాలతోపాటు ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పరిశీలిస్తుందని చెప్పారు. అగ్ని ప్రమాదం జరిగిన నల్లగుట్ట భవనాన్ని కూల్చేందుకు రూ.41 లక్షలకు టెండర్ ఖరారైందని తెలిపారు. గురువారం నుంచి కూల్చివేత ప్రారంభిస్తామన్నారు. చిన్నపరిణామంలో ఉండే అగ్ని మాపక యంత్రాలను వినియోగించడంపై ఆలోచిస్తున్నామని చెప్పారు. భవనాల్లో సామర్థ్యానికి మించి వస్తువుల నిల్వ వల్ల అగ్ని ప్రమాదాల ఉధృతి పెరుగుతున్నదని అన్నారు. కొన్ని భవనాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో షాపులు, ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ప్రమాదకరమైన వస్తువులు నిల్వ చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణాలపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

**పాతబస్తీలోనూ తనిఖీలు**

హైదరాబాద్‌లోని ఎత్తయిన అపార్ట్‌మెంట్లతోపాటు, పాతబస్తీలో ఇరుకు సందుల్లోని భవనాల్లో సైతం తనిఖీలు చేపట్టాలని చెప్పారు. అగ్నిమాపక శాఖకు కూడా ఆధునిక వాహనాలు, అగ్నిమాపక యంత్రాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. అగ్నిమాపక శాఖకు కావాల్సిన వాహన, వస్తు, యంత్ర సామగ్రి కోసం అవసరమైన ప్రతిపాదనలను వెంటనే పంపాలని సీఎస్ శాంతికుమారిని కోరారు. సికింద్రాబాద్‌లోని రాంగోపాల్‌పేటలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. సకాలంలో స్పందించి ఎక్కువ ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

**నిబంధనల ప్రకారమే**

గణతంత్ర దినోత్సవ వేడుకలు నిబంధనల మేరకు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఇందులో రాజకీయం ఏమి ఉండబోదని స్పష్టం చేశారు. కేసీఆర్ పుట్టిన రోజున సచివాలయం ప్రారంభిస్తే తప్పేంటని ప్రశ్నించారు. ద
ఆ భవనంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడంలేదని చెప్పారు. మోదీ పుట్టిన రోజు నాడు కేంద్ర ప్రభుత్వం ఏదైనా కడితే దాన్ని ప్రారంభించుకోవచ్చన్నారు. ప్రతి దాన్ని వివాదం, రాజకీయం చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని విమర్శించారు.

# ప్రతిపక్షాల్లో కోవర్టులు!

- మొదటి పేజి తరువాయి

ప్రజలు చెమటోడ్చిన సొమ్ములు కాదా?" అని ఈటల ప్రశ్నించారు.

**ప్రజాస్వామ్యాన్ని చెరబట్టారు..**


రూ.లక్షల కోట్ల అక్రమ సంపాదనతో ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ చెరబట్టారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ధరణిని తీసుకువచ్చి రూ.లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, వాటిని అమ్ముకుని, తెలంగాణ ప్రజల సొమ్మును ఇతర రాష్ట్రాల్లో పంచుతున్నారని అన్నారు. అటుకులు బుక్కి ఉద్యమం చేసినట్లు చెప్పుకొన్న కేసీఆర్‌కు ఇంత తక్కువ కాలంలో ఇన్ని వేల కోట్ల డబ్బు ఎలా వచ్చిందో చెప్పాలన్నారు. పార్టీ ఫండ్‌గా రూ.850 కోట్లు ఎవరిచ్చారు? ఎప్పుడిచ్చారు? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌తోపాటు నగరం చుట్టుపక్కల కొల్లగొట్టిన ప్రభుత్వ భూములు, ఎల్లమ్మబండ భూములు, ధరణి వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గోదావరి వరదలతో కాళేశ్వరం ప్రాజెక్టులో మునిగిన పంపులు, వాటిల్లిన నష్టాన్ని తేల్చేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, నష్టంపై శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నామంటున్నారని, కానీ..తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్తు ఇచ్చినట్లు నిరూపించినా తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. డిస్కమ్‌లు రూ.70 వేల కోట్ల అప్పుల్లో మునిగి కుప్పకూలే ప్రమాదం ఏర్పడిందని, అందుకే ఏసీడీ చార్జీల పేరిట ఎల్‌టీ వినియోగదారుల నుంచి కూడా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్ సమావేశాలు నిర్వహించడం రాచరికపు పోకడలకు పరాకాష్ఠ అని ఈటల ధ్వజమెత్తారు. గడచిన 13 నెలలుగా తనను ఏ అధికారిక కార్యక్రమాలకూ ఆహ్వానించలేదని ఈటల తెలిపారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కాబోతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని పట్టించుకోనన్నారు.

## చినజీయర్ స్వామి కి పద్మ భూషణ్, కీరవాణి కి పద్మశ్రీ పురస్కారం

ఢిల్లీ రిపబ్లిక్ డే సందర్భంగా పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను ఈ అత్యున్నత పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది. ఈ ఏడాదికి గాను మొత్తంగా 106 పద్మ పురస్కాలు ప్రకటించిన కేంద్రం.. వీటిలో ఆరుగురిని పద్మవిభూషణ్, తొమ్మిది మందిని పద్మభూషణ్, 91మందిని పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 12మందిని పద్మ పురస్కారాలు వరించాయి. తెలంగాణ నుంచి ఆధ్యాత్మిక విభాగంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చినజీయర్ స్వామిబీ కమలేశ్ డి పటేల్ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణిని పద్మశ్రీ వరించింది.(తెలంగాణ నుంచి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన వారిలో మోదడుగు విజయ్ గుప్తా(సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంల)బీ హనుమంతరావు పసుపులేటి(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం, విద్య) ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి (కళలు)గణేశ్ నాగప్ప కృష్ణరాజనగరబీ అబ్బారెడ్డి నాగేశ్వరరావుబీ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్)బీ సీవీ రాజు, కోట సచ్చిదానంద శాస్త్రి (ఆర్ట్)బీ బీసంకురాత్రి చంద్రశేఖర్ (సామాజిక సేవ)బీ ప్రకాశ్ చంద్రసూద్ (సాహిత్యం, విద్య విభాగంలో) లు ఉన్నారు

## ఆన్‌లైన్‌లో ఆన్సర్‌షీట్స్ మూల్యాంకణం.. పైలట్ ప్రాజెక్టుగా లాంగ్వేజెస్, ఆర్ట్స్ సబ్జెక్టులు

**హైదరాబాద్, :** విద్యార్థులు ఏడాదంతా కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటారు. అయితే ఒక్కోసారి జవాబు పత్రాల మూల్యాంకనంలో జరిగే తప్పిదాల వల్ల విద్యార్థుల తలరాతలు మారే ప్రమాదమూ ఉంది. ఫలితాలప్పుడు ఫెయిల్ అయిన విద్యార్థి..రివ్యాల్యుయేషన్‌లో పాసైపోతారు. ఒక సబ్జెక్టులో జీరో మార్కులొచ్చిన విద్యార్థికి ఏకంగా పాస్ మార్కులొస్తాయి. ఒకవేళ ఆ విద్యార్థి రివ్యాల్యుయేషన్ చేసుకోకపోతే మరీ ఆ విద్యార్థి భవిష్యత్తు ఏంటీ?. కొందరు సెన్సిటివ్ విద్యార్థులైతే ఏకంగా ఆత్మహత్యలకు కూడా పాల్పడే ప్రమాదమూ లేకపోలేదు. గతంలో ఇలా పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో జరిగిన సాంకేతిక తప్పిదాల కారణంగా పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈక్రమంలోనే ఏ ఒక్క విద్యార్థికి ఏ ఒక్కమార్కు నష్టపోకుండా ఉండేలా ఇంటర్ జవాబు పత్రాలను పటిష్టంగా, పారదర్శకంగా మూల్యాంకనం చేయాలని గత కొంత కాలంగా ఇంటర్ బోర్డు భావిస్తోంది. ఈనేపథ్యంలోనే ఈ విద్యాసంవత్సరంలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఆన్‌లైన్ మూల్యాంకనం కోసం 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు పబ్లిక్, అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ, రీ-ఎవాల్యుయేషన్ డిజిటల్




ఎవాల్యుయేషన్ కోసం ఏజెన్సీని ఎంపిక చేయాలని నిర్ణయించింది. దీనికోసం టెండర్లను బుధవారం నుంచి ఆహ్వానిస్తోంది. బిడ్ దాఖలుకు ఫిబ్రవరి 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించింది. ఈమేరకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. మేలో అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. అయితే మెయిన్ ఆప్షనల్ సబ్జెక్టులు (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, బాటనీ తదితర) ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయకుండా లాగ్వేజెస్, ఆర్ట్స్ పేపర్లు మాత్రమే దిద్దనున్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమలు చేయబోతున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు చెప్తున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సత్ఫలితాలు వస్తే వచ్చే 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు మాత్రం అన్ని సబ్జెక్టులకు అమలు చేస్తామని చెప్పారు.

**ఎలాంటి లోపాలు లేకుండా .**

ఆన్‌లైన్‌లో జవాబు పత్రాలు దిద్దడం ద్వారా ఎలాంటి లోపాలకు ఆస్కారం ఉండదు. పారదర్శకంగా ప్రక్రియ ఉంటుంది. సమయం కూడా ఆదా అవుతోంది. అదే మాన్యువల్‌గా అయితే తప్పులు దొర్లడానికి అవకాశం ఉంటుంది. మార్కుల కౌంటింగ్‌లో తేడా ఉండే అవకాశం ఉంటుంది. వందలాది మంది అధ్యాపకులను మూల్యాంకన కేంద్రాలకు రప్పించి జవాబు పత్రాలను దిద్దడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారు. వీరి పేపర్లను మాన్యువల్‌గా దిద్దాలంటే సుమారు నెలరోజుల సమయం పడుతోంది. అదే ఆన్‌లైన్‌లో దిద్దాలంటే 15 నుంచి 20 రోజుల్లో దిద్దేస్తారు. ముఖ్యంగా మార్కుల విషయంలో, రీకౌంటింగ్‌లో విద్యార్థులకు మేలు జరుగుతుంది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
26 జనవరి 2023
www.subhatelangana.in


## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ.



**మహబూబాబాద్ :**గూడూరు మండల కేంద్రలోనీ తహశీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ చెక్కులు మండల కో ఆప్షన్ ఎండీ రహీం చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రానికి14 చెక్కులు రాగ ఆ చెక్కులను ధారకాస్తూ చేసుకున్న వారికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వాంకుడోత్ కటార్ సింగ్,బిక్కు, ఆర్ ఐ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ సూరయ్య, వీఆర్ఏ జంకిలాల్ లబ్ధిదారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడేళ్ల పాపపై ఓ కామాంధుడు అత్యాచారానికి ఒడిగట్టాడు .



గార్ల మండలం మద్దివంచ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండాలో అశోక్ (25) అనే కామాంధుడు అదే తండాకు చెందిన మూడేళ్ల పాపపై అత్యాచారానికి పాల్పడ్డాడు. పాప తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్లింది చూసి ఇంట్లో నిద్రిస్తున్న పాపపై నిందితుడు ఈ దారుణానికి ఒడిగట్టాడు. పాప పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద నిందితుడిపై కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు పాపను హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

- ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ




ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ.. అందరూ ఎలాంటి ఒత్తిడులకు, ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీగా ఓటు వేయాలని,ఉత్తమ పరిపాలకులను ఎన్నుకొని దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను నిర్వహించాలని తెలియజేశారు. ఓటు వేయడం మనవిధి అని మనవిధిని మనం సక్రమంగా నిర్వర్తించడం కూడా దేశభక్తిని కలిగి ఉండడమేనని అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించిన రాజనీతిశాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ జాహెదా బేగం, రాజనీతిశాస్త్ర విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞను ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో అందరితో చదివించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, డాక్టర్ సురేష్, మల్లేశం, సుబ్రహ్మణ్యం, డాక్టర్ శంకర్, డాక్టర్ శశిధర్, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ సునీత,అవేస్ మొహియుద్దీన్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేష్ రెడ్డి,విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**టేకులపల్లి :**మండలంలోని మూడు తండా గ్రామానికి చెందిన మూడు బిచ్చు కుమారుడు నవీన్ మరణించగా...

ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్

ఈ పరామర్శలో %దీ=ా% ప్రధాన కార్యదర్శి బోడా బాలునాయక్ , టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్, ఎంపీటీసీ అప్పారావు, బానోత్ రామానాయక్, కిషన్ నాయక్, బానోత్ రవి నాయక్, గుగులోత్ కృష్ణ నాయక్, బానోత్ నాగేందర్ మరియు నాయకులు పాల్గొన్నారు


## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ప్రభుత్వం



**అడ్డగుడూరు మండల :** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత నిర్వహిస్తున్నటువంటి కంటి వెల ుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజున అడ్డగూడూరు మం డలం గోవిందపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈకా ర్యక్రమంలో అడ్డగూడూరు మండల జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య పాల్గొని వారు కంటి పరీక్షలు చేయించుకోవడం అలాగే కార్యక్రమ నిర్వహణ బాధ్యతను అందరికీ వివరించడం జరిగింది. జెడ్పిటిసి జిల్లా కోఆప్షన్ మెంబర్ గుడింగ జోసెఫ్, బిఆర్ఎస్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ కోఆప్షన్ నెంబర్ మాదాను అంతోని, గోవిందాపుంరం సర్పంచ్ మాధను వెరోనికమ్మ చిన్నప,డాక్టర్లు ఏఎన్ఎం నర్సులు ఆశా వర్కర్లు మరియు బాలెంల అయోధ్య,బాలెంల సురేష్, బిఆర్ఎస్వి తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు,పట్టాలు ఇప్పిస్తామని డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## గుడిసెలు వేసుకున్న పేదలకు సిపిఐ నాయకుల విజ్ఞప్తి



కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని పాపాయిగూడ భూదాను భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇప్పిస్తామని డబ్బు వసూళ్లకు పాల్పడుతున్న దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా డబ్బు వసూళ్లకు పాల్పడితే సిపిఐ నాయకులకు లేదా స్థానిక పోలీసులకు ఆధారాలతో సహా సమాచారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు విజ్ఞప్తి చేశారు. పాపాయిగూడ భూ పోరాట గడ్డపై బుధవారం సిపిఐ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి పూర్తి వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు రెవిన్యూ పరిధిలో గల పాపాయిగూడ సర్వే నెంబరు 215 నుండి 224 వరకు గల భూదాన్ భూముల్లో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలను ఇప్పించాలనే దృఢ సంకల్పంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అతని అనుచరులు పాత తేదీల్లో పట్టాలు ఇచ్చినట్లుగా నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించి అక్రమ మార్గంలో అమాయక ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలకు భూములను విక్రయించి భూదందా చేస్తున్నారని వారు తెలిపారు.ఈ క్రమంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ పోరాటంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలను లక్ష్యంగా చేసుకొని ప్రతి గుడిసె వద్దకు వెళ్లి ఈ స్థలానికి సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను తాము ఇస్తామని అందుకుగాను తమకు వేల రూపాయల్లో డబ్బులు ఇవ్వాలని నిరుపేదలను మభ్యపెడుతూ వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని ఈ విషయం పట్ల గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ విషయాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సుమారు రెండు దశాబ్దాల కాలంగా భూదాను భూములకు సంబంధించిన కేసులు హైకోర్టులో పెండింగులో ఉండడం జరిగిందని అంతకు ముందు యాభై సంవత్సరాల క్రితం నుండి ప్రభుత్వ రికార్డుల్లో సైతం భూధాను భూములుగా నమోదు చేయబడి ఉందన్నారు. సదరు భూదాన్ భూముల్లో తప్పుడు ఓ.ఆర్.సి సంపాదించుకున్న బోగస్ ప్రొసీడింగ్ పత్రాలు సృష్టించి అక్రమ మార్గంలో వ్యాపారాలు చేస్తే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోబోదని తగిన రీతిలో బుద్ధి చెబుతామని అలాంటి వ్యక్తులు, సంస్థలను న్యాయస్థానంలో దోషులుగా నిలబడక తప్పదని సిపిఐ నాయకులు హెచ్చరించారు. భూదాన్ భూములు నిరుపేద ఇళ్ల స్థలాలకు కేటాయించే వరకు పేద ప్రజలకు అండగా ఉంటామని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఎవ్వరికి కూడా ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని అలా చెల్లిస్తే మీరే బాధ్యులు అవుతారన్నారు. ఈ విషయంలో సిపిఐ పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు.

## ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల సౌకర్యాలను మెరుగుపరచాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని నూతన వార్డు కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ ప్రజాలందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వైద్యం పట్ల ప్రజలకు సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. రాష్ట్రంలో తెరాస రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ చాలావరకు మారుమూల ప్రాంతాలలో వైద్యం అందక ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోలిపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కేజీ టు పీజీ విద్య అని ప్రకటించి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు అని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నిజాం నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు బద్దం రవీందర్, ఏఇ నరేంద్ర తేజ, జిహెచ్ఎంసి జవాన్ యాదయ్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన కంటి వెలుగు క్వాలిటి కంట్రోల్ డాక్టర్ హిమబిందు





**టేకులపల్లి :**మండలంలో సులా నగర్ మరియు ప్రగళ్లపాడు గ్రామపంచాయతీలలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కంటి వెలుగు క్వాలిటీ కంట్రోల్ అధికారిణి డాక్టర్ హిమబిందు ఆకస్మిక తనిఖీ చేశారు జరుగుతున్న కార్యక్రమాన్ని పూర్తిగా పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు 18 సంవత్సరాలు దాటిన వారందరూ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అవసరమైన వారందరికీ కళ్లద్దాలు మరియు మందులు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ దినేష్ కంటి వెలుగు వైద్యాధికారులు డాక్టర్ శ్రావణి డాక్టర్ పావని ఆప్తాలిమిక్ ఆఫీసర్ లు సనత్ కుమార్ ఫాతిమా దివ్య సతీష్ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ వీసం శకుంతల కార్యదర్శులు లక్ష్మీనారాయణ పవిత్ర %ూచీవీ% లు లలిత కళావతి అనసూయ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎందు జాతీయ ఓటర్ల దినోత్సవం పాఠశాల ఉపాధ్యాయులు భానోత్ లక్ష్మ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం గురించి వివరించారు ప్రజాస్వామ్య వ్యవస్థలు ఓటు వల్ల కలిగే ప్రయోజనాలపై సుదీర్ఘంగా చరిత్రను వివరించారు ఓటు హక్కు వినియోగం గురించి దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు వారి స్థాయి తగ్గట్టుగా వివరించారు ప్రదర్శించి రంగురంగుల ఓటు హక్కు గురించి ప్లే కార్డుల ద్వారా ప్రదర్శించి బహు మతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు రవీందర్ పద్మ సుజాత రమాదేవి పాల్గొన్నారు

## తెల్లవారుజామున రెండు ఇండ్లలో, రెండు కార్యాలయాల్లో చోరీ



ఎల్బీనగర్ ఇద్దరు దొంగలు హల్ చల్ చేశారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న చంద్రపురి కాలనీలో మంగళవారం తెల్లవారుజామున రెండు ఇండ్లలో, రెండు కార్యాలయాల్లో చోరీకి పాల్పడ్డారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా... పక్కన ఉన్న ఇండ్లకు గడియ పెట్టి మరీ... వారి పని కానిచ్చేశారు. ఇంతటితో కాకుండా మరో ఆరు ఇళ్లలో చోరీకి విఫల యత్నం చేశారు. సుమారు అర్ధరాత్రి మూడు గంటల ప్రాంతంలో దొంగల వచ్చినట్లు సీసీ ఫుటేజ్ దృశ్యాల్లో పోలీసులు గుర్తించారు. అయితే చెన్నైలో నివాసం ఉంటున్న వారి ఇంట్లో సుమారు ఎనిమిది లక్షల నగదుతో పాటు విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిసింది. కాగా ఇద్దరే ఉన్నారా అనే కోణంలో ఇంకెవరైనా దర్యాప్తు పాల్గొన్నారా.. ప్రారంభించారు. త్వరలోనే నిందితులను పట్టుకుని పూర్తి వివరాలు తెలియజేస్తామని పోలీసులు తెలిపారు.

ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎస్ఓటి, సిసిఎస్, క్రైమ్,టీమ్స్ సంయుక్తంగా నేరస్థులను పట్టుకోవడానికి పనిచేస్తున్నాయి. సీసీటీవి ఫుటేజీలు,పాతనేరస్థులను ధృవీకరించి తొందర్లోనే పట్టుకుంటామని ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.


## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షుడు అశోక్ గౌడ్



**అడ్డగుడూర్ మండల :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని అడ్డగుడూర్ బీఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం భారతదేశానికి వెలుగు లాంటిదని,గత ప్రభుత్వంలో సర్కారు వైద్యం వద్దు అనే రోజులు పోయి సర్కారు వైద్యం కావాలనే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకోవచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు ప్రజలందరూ ఆధార్ కార్డ్ వెంట తెచ్చుకొని ప్రతి ఒక్కరూ కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ తో పాటు కళ్ళజోడు ఉచితంగా అందిస్తారని తెలిపారు.కంటి వెలుగు కార్యక్రమాన్నీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బెస్ట్ బూత్ లెవెల్ అధికారిగా శ్రావణ్ కుమార్.



**తొర్రూర్ డివిజన్ :** పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల బెస్ట్ బూత్ లెవెల్ అధికారిగా ఎన్నికైనట్లు నియోజకవర్గ ఎన్నికల తహసీల్దార్ విజయభాస్కర్ తెలిపారు. జాతీయ ఓటర్ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ వారీగా ఆరుగురు బెస్ట్ బూత్ లెవెల్ అధికారులను ఎంపిక చేయడం జరిగిందని అందులో తొర్రూరు మండలం నుండి సోమవారం గ్రామానికి చెందిన వీఆర్ఏ శ్రావణ్ కుమార్ బెస్ట్ బూత్ లెవెల్ అధికారిగా ఎంపిక అవడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ బెస్ట్ బూత్ లెవెల్ అధికారిగా ఎంపిక అవ్వడం సంతోషకరమని దీనివల్ల ఇంకా మరింత బాధ్యత పెరిగిందని శ్రావణ్ తెలిపారు.

## బాల్కొండలో కొనసాగుతున్న వి పి ఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్




నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో గత 12 రోజులుగా విపిఆర్ కప్ క్రికెట్ మ్యాచ్ కొనసాగుతుంది ఇందులో భాగంగా బుధవారం 12వ రోజు జరిగిన మ్యాచ్ తల్వార్ బ్రదర్స్ బోదేపల్లి జట్ల మధ్య జరిగింది, ఇందులో తల్వార్ బ్రదర్స్ జట్టు గెలుపొందారు .ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా సుమీర్ నిలిచాడు.ఈ మ్యాచ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ స్టేట్ సెక్రటరీ తారీఖ్ అన్సారి చేతుల మీదుగా మాన్ అఫ్ ది మ్యాచ్ బహుమతిని సుమిర్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సూరజ్ రెడ్డి, బాల్కొండ ఉపసర్పంచ్ షేక్ వాహాబ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సాగర్ యాదవ్ ,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,మ్యాచ్ నిర్వాహకులు మామిడి రాకేష్ ,ఎం ఏ షాహిద్ ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వాసవి క్లబ్ పునరుద్ధరణ

- గుర్తింపు లేని సంఘాలకు ఆశ్రయమివ్వొద్దు
- వాసవి క్లబ్ జిల్లా ఇంచార్జ్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్

తొర్రూర్ డివిజన్:

- వాసవి క్లబ్ ఆఫ్ తొర్రూరు, వనిత క్లబ్ లను పునరుద్ధరిస్తున్నట్లు వాసవి క్లబ్ జిల్లా ఇంచార్జ్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ తెలిపారు.
- బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తొర్రూరు
- వాసవి క్లబ్, వనితా క్లబ్ ల పునరుద్ధరణ పై సంఘ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు.
- వాసవి క్లబ్ ఆఫ్ తొర్రూర్ నూతన అధ్యక్షునిగా వజినపల్లి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిదిరాల నవీన్ కుమార్, కోశాధికారిగా చీదర మహేష్, ఉపాధ్యక్షుడిగా బిజ్జాల అనిల్ కుమార్ లను నియమించారు. అతి త్వరలో వనితా క్లబ్ కమిటీని ప్రకటిస్తామని తెలిపారు.

**ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ....**

తొర్రూరు వాసవి, వనిత క్లబ్ లకు వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నుంచి గుర్తింపు ఉందని, 881(26-01-2003), వాసవి వనిత క్లబ్ ఆఫ్ తొర్రూరు 1051/14-04-2004 లకు రిజిస్ట్రేషన్ ఉందని, గుర్తింపు ఉన్న ఈ క్లబ్ లను తిరిగి పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రాంత ప్రజలు, ఆర్యవైశ్య కులస్తులకు వాసవి క్లబ్ నిబంధనలకు లోబడి వీలైనంత మేరకు సేవలందించేందుకు ఈ క్లబ్బులు ముందుకు వస్తున్నాయని అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు వాసవియన్ పాలకుర్తి గాయత్రి అంగీకారంతో ఈ రెండు క్లబ్బులకు నూతన కార్యవర్గాలను అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు.



క్లబ్ సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఈ ప్రతిపాదిత కార్యవర్గం వారు కాకుండా మరెవరైనా అనధికారికంగా వాసవి క్లబ్ సభ్యత్వాల పేరున మీ వద్ద డబ్బులు వసూలు చేస్తే ఇంటర్నేషనల్ క్లబ్ కు ఎలాంటి సంబంధం ఉండదని తెలియజేశారు . తొర్రూర్ లో ఈ రెండు క్లబ్బులకు తప్ప ఎవరికీ కూడా అధికారిక అనుమతి లేదని స్పష్టం చేశారు. వాసవి క్లబ్ ఆఫ్ తొర్రూర్ లెజెండ్స్ పేరున కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా కమిటీని ఏర్పాటు చేసుకుని స్వీయ ప్రకటనలు చేసుకోవడం సరికాదన్నారు. ఈ కమిటీకి ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ప్రతినిధులు ఎవరూ కూడా గుర్తింపు ఇవ్వలేదన్న విషయాన్ని సోదర ఆర్యవైశ్య కుల బాంధవులందరూ కూడా గమనించాలని కోరారు. విశ్వసనీయత, గుర్తింపు లేని సంఘ ప్రతినిధులను ఆర్యవైశు ్యలు నిలదీయాలని కోరారు. త్వరలోనే నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ చలువాది సత్యనారాయణ, బోనగిరి శంకర్, చిదిరాల రవి, ఉప్పల నాగేశ్వరరావు, బిజ్జాల వెంకటరమణ, కర్లపాటి రాజు, బిజ్జాల రమణ, చౌడవరపు రాము తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



**టేకులపల్లి:** మండల కేంద్రంలో తాసిల్దార్ కె.వి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం భారీ ర్యాలీ శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థి విద్యార్థులతో ప్రభుత్వ కార్యక్రమాలను సిబ్బందితో కలిసి బుధవారం హై స్కూల్ లో విద్యార్థులకు డ్రాయింగ్ సింగింగ్ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా విజేతలకు తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో దుదికూర బాలరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25 తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ఓటు హక్కు పైన ప్రజాస్వామ్య పైన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు భారతదేశ సార్వభౌమాధికరం అయినా మేము ప్రజాస్వామ్యం పైన విశ్వాసంతో భారతదేశ ప్రజాస్వామ్యం కులం మతం జాతి భావం వర్గం ఇవేవీ లేకుండా భారతీయులైన మనం జాతీయ ఓటర్ల దినోత్సవం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంసింగ్ ఠాగూర్ హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# బాల్కొండ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని బాల్కొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా భారత దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఒక వజ్ర ఆయుధం లాంటిదినీ , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. ఓటు యొక్క విశిష్టతను విద్యార్థులకు యువకులకు వారు అవగాహన కల్పించారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ అధికారులు, పోలీసు సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి కృపతో మీ సమస్యల్ని పరిష్కరిస్తాను

తొర్రూర్ డివిజన్:

- శ్రీ కంఠమహేశ్వర స్వామి కృపతో గౌడ సంఘం సభ్యుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు హామీ ఇచ్చారు.
- పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో నేడు జరుపుకున్న
- శ్రీ కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, జాతర వేడుకకు మంత్రి హాజరై పూజలు చేశారు.





**ఈ సందర్భంగా మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి మాటలు...**

- ఈ గౌడ సంఘం శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి గతంలో 5 లక్షల రూపాయలు ఇచ్చాను.
- మున్సిపాలిటీ నుంచి రోడ్, బ్రిడ్జి, ఆలయ అభివృద్ధి పూర్తి స్థాయిలో చేయిస్తాను.
- మున్సిపాలిటీకు 25 కోట్ల రూపాయలు సీఎం కేసీఆర్ గారు ఇటీవలే ప్రకటించారు.
- మీకు స్థలం ఉంటే కమ్యూనిటీ హాల్ కట్టిస్తాను. సంఘం వాళ్ళు పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు చేసుకోవచ్చు.
- పర్వతగిరిలో గుట్ట మీద శివాలయం కడుతున్నాను.
- కాకతీయుల కాలంలో కట్టింది ఇది. కాల క్రమేణా శిథిలం కావడంతో పునః ప్రతిష్ట చేస్తున్నాం.
- ఈ నెల 27,28 తేదీల్లో మీరు అంతా కుటుంబంతో వచ్చి, మా ఇంట్లో భోజనం చేసి వెళ్ళాలి.
- ఆ భగవంతున్ని ఆశీర్వాదంతో మీ సమస్యలు తీరుస్తాను.
- భక్తి శ్రద్ధలతో చేస్తే అందరి కష్టాలు తీరుతాయి.
- పాపాలు చేసినోళ్లు బాగున్నారు..బంగళాలు కడుతున్నారు..కార్లలో తిరుగుతున్నారు అని బాధ అనిపిస్తుంది. కానీ అది తాత్కాలికం.
- మనం చేసే మనకు శాశ్వతం. అదే మీ పిల్లలకు, కుటుంబానికి ఉపయోగపడుతుంది.
- ఈరోజు ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది.
- మీరందరూ కలిసి కట్టుగా ఉండాలి. అభివృద్ధి చెందాలి.
- ఈ కార్యక్రమంలో స్థానిక
- జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు, ముఖ్య నాయకులు, భక్తులు హాజరు అయ్యారు.

- కలిసికట్టుగా ఉండి అభివృద్ధి కావాలి
- గౌడసంఘం శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

# దశలవారీగా మున్సిపాలిటీ అభివృద్ధి పనుల శంకుస్థాపన



పెద్దఅంబేర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ 20 వార్డ్ లోని సన్ రేస్ కాలనీ అభివృద్ధిలో బాగంగా రోడ్ నెం.2, రోడ్ నెం.5 నందు అండర్ డ్రైనేజీ పనులను ఐదున్నర లక్షల రూపాయలతో మున్సిపల్ చైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు,డిఇ అశోక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఓరుగంటి సుజాతా కిషన్ గౌడ్, నాయకులు కొండల్ గౌడ్, జోర్క రవి, జోర్క పావని, పెద్దింటి నరసింహ రెడ్డి, పృథ్వీ, జోర్క ప్రభాకర్, కాలనీ వాసులు,తదితరులు, పాల్గొన్నారు.

# నీలగిరి వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలో నీలగిరి వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించారు మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాసిల్దార్ అమీన్ సింగ్ కార్యాలయ సిబ్బందితో కలిసి నీలగిరి వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ మండల ప్రజలు ఏమి కోరుకుంటున్నారు వారికి ఏమి కావాలి అనే విషయాలపై నిరంతరం అన్వేషిస్తూ ప్రభుత్వాన్ని ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నటువంటి నీలగిరి వార్త యాజమాన్యానికి ముందుగా గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు అనంతరం స్థానిక ఎస్సై నర్సింగ వెంకన్న మాట్లాడుతూ నిజాన్ని ని కచ్చితంగా రాస్తూ మంచి వార్తాల ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలిచి ప్రజా ప్రతినిధుల ప్రభుత్వ ఉద్యోగుల మరియు ప్రజల పట్ల ఆదరణ పేరు ప్రతిష్టలు పత్రికకు పత్రికా యాజమాన్యానికి సమాజంలో ఆదరణ పొందే విధంగా రిపోర్టర్లు వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బాలరాజు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీద్ సీనియర్ అసిస్టెంట్ రామారావు ధరణి ఆపరేటర్ వీఆర్ఏ నాగెల్లి రమేష్ ఏ ఎస్ ఐ నాగయ్య నారాయణరెడ్డి ఆర్ వెంకన్న నరేష్ రిటైర్డ్ పిసి నర్సిరెడ్డి లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బూట్లు అందివేత

- బూట్ల దాత వట్టి యాదయ్య సహకారం
- అందజేసిన బండలేమూర్ సర్పంచ్ మంగా శ్రీనివాస్





**ఇబ్రాహీం పట్నం** , మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ బూట్లు ఉంటే బాగుంటుందని ఉద్దేశంతో వట్టి యాదయ్య విద్యార్థులందరికీ బూట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ పాల్గొనీ బూట్లు పంపిణీ చేశారు. అలాగే మన గ్రామంలో దాతలు ఇంకా ముందుకు రావాలని వారు ముందుకు వస్తేనే మన గ్రామం కూడా అభివృద్ధి బాటలో ముందుకు వెళుతుందని తన వాక్కుబలంతో సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష సత్యం, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య, ఉప అధ్యక్షుడు సభావత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ , నాతి చంద్రయ్య , కిషన్ ,మాజీ సర్పంచ్ ఈశ్వర్, విద్యా కమిటీ చైర్మన్ మునిరాజ్ , మాజీ చైర్మన్ రేఖ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు విక్రమ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ , లింగం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ శశాంక
- కస్తూర్బా విద్యార్థులకు విమల ఏకరూప దుస్తుల వితరణ



తొర్రూర్ డివిజన్:

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు.


తొర్రూరు వాసి, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కేజీబీవీ విద్యార్థినిలకు విద్యార్థినులకు ఏకరూప దుస్తులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ గురుకులాలు కస్తూర్బా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ సాయి విద్య అందుతుందన్నారు. అందిస్తుందన్నారు.

విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులను గుర్తించి ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు విమల ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ రామారావు, జెడ్పిసిఈఓ రమాదేవి,డిడబ్ల్యూఓ నర్మద, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నాగవాణి,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి,జిసిఈఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




జనగామ జిల్లా కొడకండ్ల మండల పరిధిలోని పాకాల గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రతిజ్ఞ కార్యక్రమం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జాజుల శ్రీలేఖ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా తన ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరడం జరిగింది. ఓటు హక్కు ప్రజల పాలిట వజ్రాయుధమని దానిని తమ అభివృద్ధి కొరకు వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ దామోదర్ ,గ్రామ కార్యదర్శి బయన్న, హెచ్ఎం సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు ,వీఆర్ఏలు జై వెంకటయ్య ,ఏ మంజుల , వెంకటేశ్వర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఆరుగురు వీరులకు కీర్తిచక్ర

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆరుగురికి కీర్తిచక్ర, 15 మందికి శౌర్యచక్ర, 412 మందికి గ్యాలంటరీ అవార్డులను ప్రకటించింది. అశోక్ చక్ర తర్వాత రెండో అత్యున్నత పీస్‌టైమ్ గ్యాలంటరీ పురస్కారం కీర్తిచక్ర. మూడో అత్యున్నత పీస్‌టైమ్ గ్యాలంటరీ అవార్డు శౌర్యచక్ర. కీర్తిచక్ర అవార్డు విజేతల్లో డోగ్రా రెజిమెంట్‌కు చెందిన మేజర్ సుభాంగ్, రాజ్‌పుత్ రెజిమెంట్ నుంచి నాయక్ జితేంద్ర సింగ్ ఉన్నారు.

# శిలాఫలకాలకే పరిమితమై శిలగా మారిన ఎంపీ అరవింద్ - మండిపడ్డ బాల్కొండ బిఆర్ఎస్ నాయకులు

- ఎంపీ అరవింద్ బాష మార్చుకో.
- మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు.
- శిలాఫలకాలపై పేరుకే తప్ప ఎంపీ పనులు చేసింది ఏమీ లేదు.
- ఎంపీ అరవింద్ కు బాల్కొండ బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడే పద్దతి, బాష మార్చుకోవాలని బాల్కొండ బిఆర్ఎస్ నాయకులు సూచించారు.బాల్కొండ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,జడ్పీటీసీ సభ్యులు దాసరి లావణ్య-వెంకటేష్,మండల నాయకులతో కలిసి వారు మాట్లాడారు.బాల్కొండ నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని వారు స్పష్టంచేశారు. ఎంపీగా గెలిచి సంవత్సరాలు గడుస్తున్నా ఏమి అభివృద్ధి పనులు చేయలేని మీరు, బాల్కొండ నియోజకవర్గాని ఎంతగానో అభివృద్ధి చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డిని విమర్శించే అర్హత మీకు లేదని అన్నారు.బాల్కొండ మండలంలోని 10 గ్రామాల్లో ఎంతో మంది పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయం చేసిన ఘనత మంత్రి ప్రశాంత్ రెడ్డికె దక్కుతుందని వారు తెలిపారు.ఎంపీ అరవింద్ గెలిచి సంవత్సరాల గడుస్తున్నా గ్రామాల్లో ఒక్క రోజైన పర్యటించి ప్రజల బాధలు తెలుసుకున్నవా అని వారు ఎద్దవా చేశారు.మీలాగా తప్పుడు మాటలు చెప్పి మంత్రి ప్రజలకు మోసం చేయలేదని,నియోజకవర్గా అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రిని విమర్శిస్తే,తగిన రీతిలో గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని ఎంపీ అరవింద్ ని హెచ్చరించారు.ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలు సేవ చేయడం నేర్చుకోవాలని వారు హితవు పలికారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,రైతుబంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి,సర్పంచి భూస సునీత-నరహరి,ఉపసర్పంచి షేక్ వాహబ్,ఎంపీటీసీ సభ్యులు మామిడి దివ్య-రాకేష్,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్,తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com